రిపోర్టర్లు కావలెను
ప్రకాశం జిల్లాలో
'జాతీయ వార్త' తెలుగు దినపత్రికలో
పనిచేసేందుకు ఆసక్తి ఉన్న
రిపోర్టర్లు సంప్రదించగలరు
9908862557

జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక
epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

ప్రకాశం



జిల్లా వార్తలు

సోమవారం | 8-6-2026 | ప్రకాశం | సంపుటి: 3 సంచిక: 696 పేజీలు: 2 వెల : రూ.2

పేద ప్రజల పొట్ట నింపేందుకు, నిరుపేద కూలీలు పనులు లేక పస్తులు ఉండకూడదనే ఉద్దేశంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా మహాత్మా గాంధీ జాతీయగ్రామీణ ఉపాధి హామీ పథకం అమలు చేస్తున్నాయి. ప్రతి నిరుపేద కుటుంబానికి కొండంత అండగా నిలవాల్సిన ఈ మహత్తర పథకం.. కొందరు స్వార్ధపరుల పాలిట కాసులు కురిపించే కల్పతరువుగా మారింది. రెక్కాడితే గాని డొక్కాడని నిరుపేద కూలీల కష్టార్జితాన్ని ఫీల్డ్ అసిస్టెంట్లు నిలువునా దోచుకుంటున్న వైనం కందుకూరు నియోజకవర్గంలో వెలుగు చూసింది.



# ఉపాధిలో.. అక్రమ వసూళ్లు!

* వారానికి 100 నుంచి 200 వరకు కలెక్షన్లు
* నగదు ఇస్తేనే వారపు వేతనం..లేదంటే వేతనంలో కోత!
* నోరు విప్పితే పనుల నుంచి తొలగింపు అంటూ బెదిరింపులు
* ఫీల్డ్ అసిస్టెంట్ల బరితెగింపు
* అధికారుల మౌనం
* మామూళ్ల మత్తే కారణమని సర్వత్రా విమర్శలు

**కందుకూరు, జూన్ 7 (జాతీయ వార్త):** కందుకూరు నియోజకవర్గంలో ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు కూలీల వద్ద నుంచి భారీగా నిధులు వసూలు చేస్తూ అవినీతి సామ్రాజ్యాన్ని నడుపుతున్నట్లు తీవ్ర ఆరోపణలు వినిపిస్తున్నాయి. కందుకూరు మండలంలో 5000 మంది కూలీలు పనులకు హాజరవుతున్నారు అలాగే గుడ్లూరులో 5500 మంది, లింగసముద్రంలో 4000 మంది, ఉలవపాడులో 2900 మంది, వలేటివారిపాలెంలో 3600మంది కూలీలు ఉపాధి పనులకు వెళ్తున్నారు. మొత్తంగా ఎన్.ఎం.ఎం.ఎస్ రికార్డుల ప్రకారం కందుకూరు నియోజకవర్గంలో ప్రతిరోజు 21 వేల మంది ఉపాధి పనులకు హాజరవుతున్నారు. అయితే వీరికి వచ్చే వీక్లీ పేమెంట్స్ (వారపువేతనాలు) ఆధారంగా చేసుకుని ఫీల్డ్అసిస్టెంట్ తన వసూళ్ల పర్వానికి తెరలేపారు. ఒక్కో కూలి నుంచి వారానికి...200 చొప్పున వసూలు చేస్తున్నట్లు పనిచేసే కూలీల నుంచి ఆరోపణలుబలంగా వినిపిస్తున్నాయి. నియోజకవర్గంలో 21000 మందికి పైగా కూలీలుఉండగా, వారి నుంచి కమీషన్ల రూపంలోవారానికి 100 వసూలు చేసినా ఈ లెక్కన దాదాపు నెలకు కోటికి రూపాయలకు పైగా కూలీల కడుపు కొట్టి సదరు అధికారులు, ఫీల్డ్ అసిస్టెంట్లు తమ జేబులు నింపుకుంటున్నట్లు సమాచారం. ఇటీవల లింగసముద్రం మండలంలో ఓ గ్రామంలో వారపు డబ్బులు ఇచ్చేది లేదని కొందరు కూలీలు అడ్డు తిరగడంతో పనుల వద్ద పెద్ద ఎత్తున వాదోపాదనలు జరిగాయి. ఇంత జరిగిన అధికారుల స్పందన లేకపోవడం పలు విమర్శలకు తావిస్తుంది.

## భయపెట్టి.. బెదిరించి వసూళ్లు!

పనులకు మస్టర్లు వేయాలన్నా, చేసిన పనికిపూర్తి డబ్బులు పడాలన్నా తమకు ముడుపులు చెల్లించాల్సిందేనని, లేదంటే పనుల నుంచి తొలగిస్తామని ఫీల్డ్ అసిస్టెంట్లు భయభ్రాంతులకు గురి చేస్తున్నట్లు కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వ నిబంధనల ప్రకారంకూలీలకు పూర్తి వేతనం అందాల్సి ఉండగా.. ఇక్కడ మాత్రం ఫీల్డ్ అసిస్టెంట్దయా దాక్షిణ్యాలపై కూలీల బతుకులుఆధారపడి ఉన్నాయి. లంచం ఇవ్వని వారిని పనులకు రానివ్వకుండా వేధింపులకు గురిచేస్తున్నట్లు సమాచారం.

## ఉన్నతాధికారులు స్పందించాలి..

వసూళ్ల విషయం స్థానిక అధికారులకు తెలిసినా అలాంటి వారిపై చర్యలు ఎందుకు తీసుకోలేకపోతున్నారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ అవినీతి వెనుక రాజకీయ హస్తం ఎవరిదైనా ఉందా? లేక అధికారులుమామ్ముళ్లు మత్తులో ఉన్నారా అనేక అనుమానాలు ప్రశ్నలు తలెత్తు తున్నాయి.కూలీలరక్తాన్ని పీల్చుకు తింటున్న ఈ వ్యవహారంపై జిల్లా ఉన్నతాధికారులు తక్షణమేస్పందించాలని సమగ్రవిచారణ జరిపి,సదరు ఫీల్డ్ అసిస్టెంట్ల పైకఠిన చర్యలు తీసుకోవాలని, నిరుపేద కూలీలకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నారు.



జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక

# ఆర్యవైశ్యులకు అండగా కూటమి ప్రభుత్వం

**❋ ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ❋ ఘనంగా ప్రకాశం జిల్లా ఐవీఎఫ్ టీం ప్రమాణ స్వీకారం**



**కందుకూరు, జూన్7(జాతీయ వార్త):** కందుకూరు పట్టణంలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఆదివారం ప్రకాశం జిల్లా ఐవీఎఫ్ టీం ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండీ రాకేష్, మాజీ ఎమ్మెల్యే, ప్రముఖ సినీ నిర్మాత అంబికా కృష్ణ, మాజీ మంత్రి శిద్దా రాఘవరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ, నూతనంగా బాధ్యతలు స్వీకరిస్తున్న ఐవీఎఫ్ కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. కందుకూరులో తన విజయంలో ఆర్యవైశ్యుల పాత్ర ఎంతో కీలకమైందని, వారికి ఎలాంటి సమస్య వచ్చినా తాను అండగా నిలుస్తానని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వ హయాంలో వ్యాపారులను 'జే ట్యాక్స్' పేరుతో ఇబ్బందులకు గురిచేశారని, అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వ్యాపారులకు అనుకూల వాతావరణం కల్పిస్తూ పరిపాలన సాగుతోందని పేర్కొన్నారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ విజయానికి ఆర్యవైశ్యులు విశేషంగా కృషి చేశారని అన్నారు. అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి, వర్ధంతి కార్యక్రమాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. అలాగే, పొట్టి శ్రీరాములు స్మృతివనం పేరుతో 56 అడుగుల కాంస్య విగ్రహాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండీ రాకేష్ గతంలో అనేక ఇబ్బందులు, కేసులను ఎదుర్కొన్నప్పటికీ పార్టీ పట్ల నిబద్ధతతో పనిచేశారని ఎమ్మెల్యే ప్రశంసించారు. నియోజకవర్గంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తున్నామని, ఆర్యవైశ్య సమాజానికి ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా తాను ముందుండి సహకరిస్తానని తెలిపారు. ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ రాకేష్ మాట్లాడుతూ కందుకూరు నియోజకవర్గంలో ఆర్యవైశ్యులకు అండగా నిలుస్తున్న శాసనసభ్యులు నాగేశ్వరరావుకి ధన్యవాదాలు తెలిపారు.. గత ప్రభుత్వంలో ఆర్యవైశ్యులపై దాడులు జరుగుతున్నాయి అని ప్రశ్నిస్తే కేసులతో తమ గొంతులు నొక్కేసారని కానీ కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రజలందరూ సంతోషంగా జీవిస్తున్నారని తెలిపారుఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు కూన శ్రీనివాసరావు, పల్లపోతు వెంకటేశ్వర్లు, జలదంకి కృష్ణారావు, బొగ్గవరపు సుబ్బారావు నియోజకవర్గంలో ఆర్యవైశ్య ముఖ్య నాయకులు. మహిళలు, యువకులు పాల్గొన్నారు.







## ప్రకాశం



## ముగిసిన వేసవి విజ్ఞాన తరగతులు

**ఉలవపాడు, జూన్ 7 (జాతీయ వార్త):** ఉలవపాడు శాఖ గ్రంథాలయంలో 40 రోజులు ఉచిత వేసవి విజ్ఞాన తరగతుల ముగింపు వేడుకలు గ్రంథపాలకుడు దాసరి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో శనివారం ఘనంగా జరిగింది. గ్రంథాలయ ప్రాంగణంలో విద్యార్థుల చదువుతోపాటు ఆటపాటలతో సందడి చేశారు. వేసవి విజ్ఞాన తరగతుల్లో విద్యార్థులకు పిల్లల్లో దాగి ఉన్న సృజనాత్మక శక్తిని వెలికితీసే క్రమంలో ప్రతి రోజూ జరిపిన ఆటల్లో సుమారు 400 బహుమతు లు,3 వేల రూపాయలు ప్రైజ్ మనీ అందజేశారు. మిత్రుడు వక్కలగడ్డ సత్యం మెడికల్ షాప్ వారు పిల్లలకు లెమన్ జ్యూస్ అందజేశారు. వేసవి విజ్ఞాన తరగతులు ఘనంగా జరగటానికి ఆర్థికంగా సహకరించిన దాతలందరికీ గ్రంథపాలకుడు ధన్యవాదాలు తెలిపారు. విద్యార్థులను గ్రంథాలయానికి పంపిన వారి తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

## అత్యవసర చికిత్సకు 2.5 లక్షలు సాయం

**ఎమ్మెల్యే ఇంటూరికి కృతజ్ఞతలు తెలిపిన లబ్ధిదారులు**



**వలేటివారిపాలెం, జూన్ 7 (జాతీయ వార్త):** మండలంలోని కొండసముద్రం గ్రామానికి చెందిన జనిగర్ల నారాయణమ్మకు, ముఖ్యమంత్రి సహాయనిధి (పథకం రక్షగా నిలిచింది. పేద వృద్ధురాలైన నారాయణమ్మకు ఆరోగ్యం సరిగా లేకపోవడంతో, హాస్పిటల్‌లో చూపించుకోగా, గుండెకి సంబంధించి 3 చోట్ల వాల్స్ బ్లాక్ అయ్యాయని డాక్టర్లు చెప్పారు. అర్జెంటుగా గుండె ఆపరేషన్ చేయాలన్నారు. ఆపరేషన్‌కు ఆర్థిక సహాయం అందించాలని నారాయణమ్మ కుమారుడు రమేష్, శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావుని కలిసి విజ్ఞప్తి చేశారు. దీంతో స్పందించిన ఎమ్మెల్యే తక్షణ వైద్య సహాయం కోసం లెటర్ ఆఫ్ క్రెడిట్ ద్వారా 2.5 లక్షల రూపాయలు మంజూరు చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

## దేవర కొలుపులో.. ఎమ్మెల్యే ఇంటూరి



**కందుకూరు, జూన్ 7 (జాతీయ వార్త):** కందుకూరు పురపాలక సంఘ పరిధిలోని వెంకటాద్రిపాలెం లో ఆదివారం మేకల వారి దేవరకొలుపులు కార్యక్రమం జరిగింది. మేకల కుటుంబ సభ్యులు ఆహ్వానం మేరకు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు హాజరై దేవర గుడి వద్ద పూజల నిర్వహించి వారి ఆతిథ్యాన్ని స్వీకరించారు. ఎమ్మెల్యే వెంటపట్టణ టిడిపి అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, పార్టీ నాయకులు ఘట్టమనేని సుబ్బారావు, రావూరి రామకోటయ్య, గుత్తా మల్లికార్జున, జిల్లెలమూడి మాధవరావు తదితరులు పాల్గొన్నారు.



## మాదాల కృషి.. ఇంటూరి చొరవతో తీరిన నీటి కష్టాలు

**వలేటివారిపాలెం, జూన్ 7 (జాతీయ వార్త):** గత కొంతకాలంగా మండలంలోని పోలినేనిపాలెం గ్రామంలో తాగునీటి కష్టాలు వెంటాడుతున్నాయి. ఒక పక్క ప్రచండభానుడు ఉగ్రరూపంతో ఎండలు మండుతుంటే మరోపక్క గుక్కెడు నీటి కోసం గ్రామస్తుల బాధలు వర్ణనాతీతం. గ్రామంలోని బీసీ ఎస్సీ కాలనీలకు గత కొంతకాలంగా రాళ్లపాడు రోడ్లపాడు రక్షిత మంచినీటి పథకం నుండి నీటి సరఫరా జరగడం లేదు. దీంతో ఆయా కాలనీవాసులు మండల పార్టీ అధ్యక్షుడు మాదాల లక్ష్మీ నరసింహంకు తెలిపారు. దీంతో ఈ విషయాన్ని మాదాల.. కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే చొరవతో యుద్ధ ప్రాతిపదికన సమస్యను పరిష్కరించారు. అధికారులు సమస్యను పరిష్కరించేందుకు బోరు వేసి మోటార్ అమర్చారు. తద్వారా డైరెక్ట్ పంపింగ్ ద్వారా నీటి సరఫరా చేయించారు. దీంతో సమస్య పరిష్కారం అయింది. నూతన బోరును మాదాల లక్ష్మీ నరసింహం (చిన్న) కాలనీ వాసులతోకలిసి ప్రారంభించారు. త్వరితగతిన సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యేకు ఆయన కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు.





## సెమినార్‌ను విజయవంతం చేయాలి

**వలేటివారిపాలెం, జూన్7 (జాతీయ వార్త):** రెండేళ్ల కూటమి ప్రభుత్వ వైఫల్యాలపై సోమవారం ఇంచార్జ్ బుర్ర మధుసూదన్ యాదవ్ ఆధ్వర్యంలో సెమినార్ కార్యక్రమం జరుగుతుందని మండలంలోని నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు భారీగా తరలి వచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మండల పార్టీ అధ్యక్షుడు అనుమోలు లక్ష్మీనరసింహం ఆదివారం తెలియజేశారు.

## నిఖా వేడుకల్లో ఎమ్మెల్యే

**ఉలవపాడు, జూన్ 7 (జాతీయ వార్త):** కందుకూరు పట్టణంలోని 12వ వార్డు తెలుగుదేశం పార్టీ నాయకులు సయ్యద్ గౌస్ బాషా, సబిహ కుమారుడు ముజామ్మిల్, అస్మ నిఖా కార్యక్రమం ఆదివారం వెంగమాంబ కళ్యాణ మండపంలో జరిగింది ఈ కార్యక్రమానికి శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పార్టీ నాయకులు షేక్ సలాం, షేక్ రూబీ, సయ్యద్ అహ్మద్ భాషా, షేక్ మున్నా, షేక్ ఫిరోజ్, ఖుద్దూస్ ఖాదర్ బాషా, మంగపాటి శ్రీనివాసరావు, పరిటాల రామకృష్ణ పాల్గొన్నారు.



Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546